గొప్పవారితో గుసగుసలు

# కుమ్మరి మొల్ల

కీ॥ శే॥ శ్రీ వారణాసి శ్రీనివాసరావు

[ఒక చెరువుప్రక్క ఫలవృక్షాలు పూలమొక్కలు ఉన్న తోటలో నొక కాలువగట్టున కూర్చున్న నన్ను సమీపిస్తూ కుమ్మరిమొల్ల—]

మొల్ల : (నమస్కరిస్తూ) ఏం నాయనా, నన్నాహ్వానించారు?

నే : తమరు నమస్కారం మానేసి, యేకవచనాన్ని ప్రయోగిస్తేగాని నే నేమీ మాట్లాడను.

మొ : అదేమిటి మీరు బ్రాహ్మణులు; మేము కుమ్మర్లం.

నే : అయితే నేమమ్మా? నాకంటే పెద్దలు అన్నివిధాలా.

మొ : ఐతేమటుకు కుల మెక్కడికిపోతుంది? మీరు దణ్ణాలు పెడితే అందుకోవడం, పేర్ల చివర రావు ల్దగిలించుకోవడం, మీచేత బహువచన ప్రయోగా లందుకోవడం అవన్నీ మా కాలపువాండ్లకే తగిపోయింది. మే మేదో పాతకాలపువాండ్లం, మూర్ఖప్రపంచ సంబంధీకులం, మా వ్యక్తిత్వాన్నట్లా నడవనీండి.

నే : తమ వినయం నాకు ముచ్చటగా వుంది. కాని, ఐనా నా పట్ల నేను కోరిన చనువును జూపించండి.

మొ : సరే, నీకంత పట్టుదలెందుకు, అల్లాగే కాని, నన్ను పిల్చిన కారణమేం నాయనా?

నే తమ రాంధ్రంలో కవిత్వం జెప్పారు కాదూ?

మొ నన్నూ నా కవిత్వాన్నే చెప్పు నాయనా! ఆంధ్రంలో కవిత్వం చెప్పి నలుగురి మెప్పు పొందుదామని ఆశపడ్డ మొదటి స్త్రీ వ్యక్తిని నేనే ననుకుంటా. అదీ నాకేం పాండిత్య పటిమగాని, కవితాధోరణిగాని వుండి పడ్డ ఆశ కాదు. చిన్నప్పుడు నా కెంతసేపూ చదువుకుందా మని వుండేది. మా వృత్తిలో త్రిప్పడం కోసం మా అమ్మ కుండలిస్తే రెండుమూడుసార్లు నా చేతుల్లో పగిలిపోయాయ్. అది చూచి మా అమ్మ తిడ్తూంటే, మా వూళ్లో నొక బ్రాహ్మణ పండితుడు కనిపెట్టి నాకు చదువు చెప్తా రమ్మని, కొంతకాలంలో పంచకావ్యాలు పట్టించారు. ఆయనగారికి ఆంధ్రంలో భారత భాగవతాలంటే ప్రాణం. వారు రోజూ చదువుతుంటే వినేదాన్ని. కొంతకాలానికి శ్రీ సరస్వతీ కటాక్షం వల్ల నాకు పద్యాలు వ్రాయడ మలవడ్డది. అప్పట్నుంచీ యే కథ వ్రాద్దామా అనుకుని, రామకథమీదికి మనస్సు ప్రాకితే దాన్ని వ్రాయడ మారంభించి పూర్తిచేసా. అదే నాయనా నే వ్రాసిన గ్రంథం. అట్టే గొప్పదేంగాదు.

నే : చిత్తం. తమరా గ్రంథం విషయంలో పడ్డ ఆశ నెరవేరలేదా?

మొ నెరవేరకేం?

నే. అంటే నాకర్థంగాలా!

మొ : అర్థం కావడానికేముంది నాయనా! నే నాడదాన్ని, నా కవిత్వ మంత పటుత్వమైంది కాదు.

నే : అదేమిటండీ, ఆడవారు చెప్పిన కవిత్వమని తప్పక మెచ్చుకోవాలే?

మొ : ఆడది కుండ ల్తోముకోక కవిత్వం చెప్పడ మేమిటి యీ మాత్రం పద్యాలు చెప్పకపోతే భాషకేం లోపమువుతుందాని మా కాలంలో నోరుగలవాండ్ల ఊహ. నీవన్న భావం మీ కాలంలో ప్రబలినంత మా కాలంలో ప్రబలలా.

నే : అదేం మ్మాటండీ? నాయకురాలి వీరత్వం పొగడ్తకెక్కలా?

మొ : నాయనా, ఇది కవిత్వంగా. నాయకురాలి ధైర్యస్థయిర్యాల్లాగ నా కవిత్వం మగాళ్లను ముల్కూర్చోబెట్టేది కాదుగా.

నే : పొరబాటున నాయకురాలి సంగతి కడితా. స్త్రీ కవనాన్ని సున్నితమైన విషయముగా నెంచకపోవడం పౌరుషలోపం.

మొ : ఈ భావాల్నేటివిగాని, నాటివి కావు.

నే : అంచేత తమకో ర్కెడేర లేదన్నమాట!

మొ : ఈడేరకే? నే ననుకున్న మాదిరిగా నీడేరలా. పామరుల్లో డొక్కశుద్ధియైన వాండ్లంతా అభిమానించి మొల్లమ్మగారు చక్కని కవనం జెప్తా రని పొగిడేవారు. ఆ పొగడ్త నాకు రుచిస్తుందా నాయనా: ఎవడైనా పండితకవి అనేదాకా?

నే : ఓహో! (కొంచెముండి) నా కిప్పు డర్థమౌతూంది. అదా తమకు నొప్పి గలిగించింది! కొన్ని శతాబ్దాలైనా యింకా మరపు పుట్టించంది! చిత్తం, దాన్ని మరిచి యింత సేపు తరచినందుకు నన్ను క్షమించండి.

మొ: అయితే నేం చివర కాశల్య మూడ్చారనుకోండి. నేటికి స్వర్గంలో కనుకించినపుడలా యెందరున్నా "మొల్లా: నేనెంత తొందరబడి నిన్నట్లాగంటిని!" అని నొచ్చుకుంటా రనుకోండి ఏం లాభం! ఆవాళ నలుగుర్లో తలవంపులైంది కదా?

నే : పోనీండమ్మా! ఎవరో ఒక రనక పోతే మునిగిపోయిందా, ఆంధ్రలోకమంతా ఏకగ్రీవంగా మొల్ల రామాయణం బాగుంటుందంటూంటే?

మొ : ఔననుకోండి! ఆ సభలో నసభ్యవాక్యం బుట్టిందా, లేదా?

నే: అనకూడదనుకోండి. అయినా మర్నాడు...

మొ : ఆఁ, ప్రొద్దున్నే వచ్చారు : కూర్చున్నారు : చదువమన్నారు. అన్నపానాదులు మరచి సాయంత్రం దాకా కూర్చుని విన్నారు. ఏమైనా ఆడదాన్నని అంత నిరసన చేసారు దా అని.

నే : పోనీండి. అయిన్దో నేమైంది. మా కాలంలో దేశంలో జాజ్జట్టేలందినా కొందరో పురుషు లుంటే, ప్రపంచమహామహుకోసమేర్పడ్డ సభలో నా విజయలక్ష్మి పండిట్ అనే స్త్రీ రత్నమే భరతఖండం తరఫున వాదప్రతివాదాలు నడిపి పేరొన్మోగింది! కాప్టెన్ లక్ష్మి అనే యామే ఝాన్సి సైన్యాని కధ్యక్షురాలై పేర్గాంచింది! ఆడవాండ్ల నట్లా నిరసించినందుకు మగాళ్ళ కిప్పుడు సిగ్గొచ్చింది.

మొ : సిగ్గు గావడ మేమిటి కానీండి. మీ కాలంలో మావాళ్ళు మగాళ్లకు మల్లే సర్వవిషయాల్లో శక్తి మంతుల మని నిరూపించారు. అంత పని మేమూ చేయలేకపోలా—కాలానికి మా కమనసంఘస్థానానికి కట్టుబడ్డాంకాని. అప్పటికీ మాలో కొందరు శ్రీ రుద్రమాదేవి ఝాన్సీ లక్ష్మీభాయంటివారు కొంత సాహసించారు.

నే : తమరేదో రెండు పేర్లు మాత్రమే చెప్పారు. ప్రపంచచరిత్ర పరిశీలిస్తే పేరొన్మోగిన కాంతామణులు కొన్ని వేలముందుటారేమో? ! అంతవరకెందుకు? తెల్లాళ్ళ సిద్ధాంతాల్నిజమైతే మానవసంఘంలో నొం ప్రథమంలో సర్వాధికారమాడవాండ్లదేమో! తమరుస్వర్గంలో నుంటారుకదా! వారిలో సర్వజ్ఞు లుంటారంటారు వాళ్లో నే పెద్దనైనా అడిక్కనుక్కోకపోయ్యారా?

మొ : మీ కీవాం ఘుండడం సహజమే కాని ఆ దీడేరడానికొక్క అభ్యంతరముంది. నారంతా సర్వజ్ఞులేగాని వాళ్లో నెవన్నైనా పలకరించే వీలుందా? అట్లాటిదేదైనా వాళ్లో నెవరినైనా కదిలించడంతోటే చిరునవ్వు నవ్వి మరొక విషయ మెత్తుతారు. నా రెంతసేపటి కీమానవులు తమకు భగవంతుడు కటాక్షించిన శక్తిసామర్థ్యాలతో సకలము దెలుసుకొన ప్రయత్నించాలని వుంటుం దనుకుంటా. అట్లా లేకుంటే మనకున్న యే క్రొద్దిపాటు పనులో పూర్తైంతర్వాత మనకు కాలక్షేపమెట్లాగా అని ఊహిస్తారనుకుంటా. అట్లాటివిషయాలు మా కెవరికైనా తెలిపితే మే మీలోకానికి రాకపోక జ్ఞసేవాండ్లం గాబట్టి వాటిని మే మిక్కడ బైటబెడ్తే తమ యుద్దేశం చెడుతుందని అనుమానిస్తా రనుకుంటా. కాబట్టి మీ రన్నటువంటి రహస్యాలు మీ ఊహాపోహల్తో కనుక్కోవలసినట్లే తోస్తుంది. మీరు పైనన్న విషయం పాశ్చాత్యులు లౌకికమాదిరిగా ననుకుంటారు; ప్రాచ్యులింకొక మాదిరిగా ననుకుంటారు. అది సంప్రదాయాన్ననుసరించి వుంటుంది. అంతా పౌరుషేయమని వారు అపౌరుషేయమని మనము అనుకుంటూంటాం.

(ఆకాశంనుండి) మొల్లా, శచీదేవిగారి అజ్ఞ!

మొ : (ఆతురంతో లేచి) నాయనా వెళ్తొస్తా. (నిష్క్రమణ.)

నే : అరే! మిగతా వారంతా కొంత తనివితీర మాట్లాడివెళ్లా రీమెగారు హఠాత్తుగా వెళ్లారు. పోనీ, ఐనా మన మడగాల్సిన విక లేమున్నాయీమెను? పాప మేదో కవిత్వం జెప్పారుకాని తా మెన్నడు నే విషయంలోనూ ఘనుల మనుకోలా. సరే, యింకా కవులలో నెవరు మిగిలున్నారు. మిగులకేం? చాలామందున్నారు కాని, పైవారి పంథల నడిచినవారేగాని వారిలో స్వతంత్రు లెవరూ కాన్పించరు. మనకాలంలో వారిని కదలిద్దామంటే లాభంలేదు; పైనబడి కరుస్తారు; కొడ్తారుగూడాను—లేకపోతే పాకిస్థాన్‌వారి లక్షణాన్ని గ్రహించి పొడిచ్చంపినా చంపుతారు వీరు మనల్ని ఏదిబడితే అదడిగేమాత్రంవాడా అని. అదొక తేనెపట్టెను కదలించినట్లవుతుందితేనె దొరకదన్న మాటగాని. సరే ఇకచక్రవర్తుల నాహ్వానిద్దాం. ఇంతతో ఆగుదాం.

ఇంకోసారి ఎప్పుడైనా?


ప్రథమభాగం సంపూర్ణం

(ప్రస్తుతానికి గుసగుసలు ఇంతతో ఆపుతున్నాం)

—సంపాదకుడు.

---

సాహిత్య మీమాంస:



# రసగుళిక

శ్రీ పిల్లలమర్రి హనుమంతరావు

"జలజాతాసన వాసవాదిసురపూ
జాభాజనంబై తన
ర్చు లతాంతాయుధు కన్నతండ్రి శిరమ
చ్చో వామపాదంబునం
దొలగం ద్రోచెలతాంగి; యట్లయగు; నా
థుల్నేరముల్సేయ పేర
లుకంజెందిన యట్టి కాంతలుచిత
వ్యాపారముల్నేర్తురే!"

ఇది ముక్కుతిమ్మన వ్రాసిన పారిజాతాపహరణములోని పద్యం. పారిజాతాపహరణం స్వతంత్రాంధ్రప్రబంధాలలో పేరెన్నికగన్నది. ఈ ప్రబంధంలో ప్రథమాశ్వాసంసహృదయ హృదయరంజకంగా ఉంటుంది. ఇలా అన్నంత మాత్రాన మిగిలిన కావ్యాన్ని అధఃకరించినట్లు భావించరాదు—ప్రధానంగా ప్రథమాశ్వాసం మనోహరమైందని ఉద్దేశం.

పై పద్యం ప్రథమాశ్వాసాని కంతటికీ కేంద్రంలాంటిది. అందుచేత ప్రధానమైనది. ఈ పద్యం, పూర్వోత్తర కథల్ని తెలుసుకోడానికి ప్రేరణ కల్గిస్తుంది. అంతేకాక ఈ పద్యంలో ప్రస్ఫుటంగా ప్రత్యేకశిల్పం పొడకట్టుతుంది.

'శ్రీ కృష్ణమూర్తియొక్క శిరస్సు ఎడమకాలుతో సత్యభామ తన్నింది'—అనే భావాన్ని అందిస్తుందీ పద్యం. ఇది ఒక్క వాక్యంలో చెప్పదగింది. ఇల్లా కృష్ణుడి శిరస్సును తన్నింది అని చెప్పడంలో కవిత్వ మేముంటుంది గనుక? అందుచేత ఈ వాక్యానికే సొబగులు దిద్దాడు కవి. నగిషీలు చెక్కాడు అదే రాతికి. నగిషీ చెక్కకముందు ఉత్తరాయి ఆకర్షించదు. చెక్కినతర్వాత దానికో జీవం వస్తుంది.

అల్లాగే భావాన్ని పొందించడంలో ఉంటుంది కవిప్రతిభ. 'కృష్ణుడి శిరస్సును తన్నింది' అని చెప్పే యీ పద్యం కథాంశాన్ని ప్రస్తావిస్తున్నది. కథాకథనం ఇతిహాసాల్లో ప్రాధాన్యాన్ని వహిస్తుంది. ప్రబంధంలో కూడా కథ చెప్పడం అంటూ ఉండక పోదు. కాని, ఆ కథ చెప్పే సందర్భాలలో ప్రతిచోట ఆగి ప్రబంధకవి సూక్ష్మాంశాన్ని కూడా వర్ణించి, చిత్రించి, దానికొక రూపం కట్టి మనకందించడానికి పూనుకుంటాడు. ప్రస్తుత పద్యంలో ఇలాంటి పూనిక అగుపిస్తుంది.

అతన్నివటువంటి శిరస్సు ఎలాంటిదో, ఒక పెద్ద విశేషణాన్ని పొందించి, తెలిపాడు కవి. 'జలజాతాసన వాసవాదిసురపూజాభాజనంబై తనర్చులతాంతాయుధుకన్నతండ్రి శిరము' అది! మామూలు తలకాయకాదు. బ్రహ్మ-ఇంద్రుడు మొదలగాగల దేవతలయొక్క పూజకు ఆస్పదమైనటువంటిది ఆ శిరస్సు! లతాంతాయుధుడైన మన్మథునికి కన్నతండ్రి శిరస్సు అది! బ్రహ్మాది దేవతలంటే సామాన్యులు కారు గదా! అల్లాంటి వాళ్ళు పూజించే యోగ్యతకల వస్తువు కుండే మహత్త్వమెంతటిదో కదా! పైగా మన్మథుని తండ్రి అంటే లోకాని కెంత పూజనీయుడో గమనించండి. అంతటి మహనీయమైన శ్రీకృష్ణుడి శిరస్సు సుమా అని కవి రూపించే నిమిత్తం ఒకటిన్నరపాదం వాడుకున్నాడంటే అందులో ఔచిత్యాన్ని పరికించండి.

అసలు అవయవాలన్నిటిలో ఉత్తమమైన అంగం శిరస్సు. ఉత్తమాంగానికున్న గౌరవం ఇంతా అంతా కాదు. ఇది ఇల్లాగుండగా అంతటి వాని ఉత్తమాంగాని కెంతటి గౌరవముంటుందో వివేచించుకోవాలి. అంత ఘనత కల్గిన ఆ శిరస్సును 'లతాంగి వామ పాదంబునం దొలగం ద్రోచినది'. ఎంతటి అపచారం! ఇంతకన్నా తప్పిదముంటూ ఉంటుందా? అనే భావం వెంటనే చదువరులకు కలుగకమానదు. ఎంతగా తనకు వశ్యుడైనా శ్రీ కృష్ణమూర్తిని సత్యభామ అంత చుల్కనగా చూస్తుందా? చూడడంకాదే? తన్నుతుందా? నా మొగుణ్ణి నేను తన్నుకున్నానంటే ఊరుకుంటుందా లోకం? సత్య కొక్క దానికేకాదు నాథుడు; లోకనాథుడాయన! లోకానికేం సమాధానం చెపుతుంది మరి? దీన్ని కవి చక్కగా భావించాడు. నేనున్నా లేవమ్మా లోకానికి చెప్పడానికి, అని తిమ్మకవి చెప్పాడు. సత్యభామ ఉచితానుచితజ్ఞానం లేనటువంటి దని దూషించే వాళ్ళనోళ్లను కట్టివేశాడు చూడండి: "నాథుల్నేరము ల్సేయ పేరలుకం జెందినయట్టి కాంతలుచితవ్యాపారము ల్నేర్తురే" అన్నాడు.

ముందు నేరంచేసినవాడు నాథుడు. అది కారణంగా కాంత పేరలుక చెందింది. ఇలాంటి సమయంలో ఉచితవ్యాపారం గమనించలేదంటే అది అసమంజసం కాదంటాడుకవి. అసలు నాథుడెందుకు నేరం ఆచరించాలి? పారిజాత కుసుమాన్ని రుక్మిణికే ఎందుకియ్యాలి? ఇస్తే ఇచ్చాడు. ఆ సందర్భాన 'ఆ మతకరి వేలుపుంద పసి (నారదుడు) సత్యనెందుకు స్మరించాలి? మగడు చనవిచ్చిపుచ్చుకోడం ఏటివ్యాయం? ప్రాణసదృశబంధువైన పతియే "కడు మేరదప్పిన" కులకాంతకు గతి వేరే ఉన్నదామరి?— ఇవన్నీ సత్యభామ మనసులో రేకెత్తినభావాలు. పేరలుక తెప్పించినవి ఇవే. సత్యమనసు కని